# రెస్టారెంట్లు స్వీట్ హౌస్‌ల తనిఖీలు... జరిమానాలు...

**– మున్సిపల్ కమిషనర్ రవీందర్**



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో గల రెస్టారెంట్లు హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మంగళవారం తనిఖీలు నిర్వహించి పరిశుభ్రత పాటించని సింగల్ న్యూస్ ప్లాస్టిక్ వాడే యజమానులకు జరిమానార్ విధించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పట్టణంలోని స్వీట్ హౌమ్ లు బేకరీలు హోటల్లు రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు పరిశుభ్రతను పాటించాలని నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని సరైన నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు అంతేకాకుండా సింగల్ న్యూస్ ప్లాస్టిక్ వాడకండి పూర్తిగా నిషేధించాలని కోరారు లేని పక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు ఇట్టి తనిఖీల్లో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్ రికార్డు అసిస్టెంట్ జగదీష్ వార్డు ఆఫీసర్ హేమంత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి 42% రిజర్వేషన్ కొరకు కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన బిసిఎస్ఎస్టి జేఏసీ నాయకులు



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): బీసీ 42% రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో బీసీలకు 42% విద్యా, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల 9వ షెడ్యూల్ చేర్పు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి విజ్ఞప్తి. మేము 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెం. 3 మరియు 4 ద్వారా మార్చ్ 2025 లో విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద 9వ షెడ్యూల్లో చేర్చుడానికి పెండింగ్లో ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి నైన్త్ షెడ్యూల్డ్ అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని మనవి చేస్తున్నాము. 2. రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. 3. 42% రిజర్వేషన్స్ లో ఉప వర్గీకరణ చేయాలి. అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి. 4. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20,000కోట్ల ఖర్చు చేస్తామని ప్రకటించినా, మొదటి సంవత్సరంలో కేటాయించిన 9,200 కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 5. రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలలో 90 శాతం ప్రాతినిథ్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలలో 90% ప్రాతినిత్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిథ్యం రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాము. మా ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వేమన. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ మహారాజ్. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా సలహాదారుడు నరేష్ మహారాజ్. అఖిలపక్ష జిల్లా అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట రాములు. %దీజ% రాష్ట్ర సంక్షేమ సంఘం అర్చన గౌడ్. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ శంకరా ప్రభాకర్. బహుజన రాజ్యసమితి అధ్యక్షుడు వినోద్ కుమార్. తెలంగాణ రైతు సంక్షేమ సమితి కృష్ణయ్య. కృష్ణం. రమేష్. నాగార్జున. భాస్కర్. జోష్ రాజు. నాగరాజు. నరేష్. శివం.– బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# సీఐ పాత్ర కథనం పై విచారణ కొనసాగిస్తున్న అడిషనల్ ఎస్పీ శంకర్



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): వసూళ్ల పర్వంలో సీఐ పాత్ర కథనం పై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి విచారణకు ఎస్పీ టి శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు ఎస్పీ కే.శంకర్ కు ఆదేశించినట్టు సమాచారం. ఈ విషయం పై జిల్లా అదనపు ఎస్పీ కే.శంకర్ ని వివరణ కోరగా ఎస్పీ ఆదేశాల మేరకు గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ పై డిపార్ట్మెంటల్ అంతర్గత విచారణ చేపడుతున్నామని పాగుంట జాతరలో వసూలు చేసారని వస్తున్నా అభియోగాల పై నిష్పాక్షపాతంగా విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవినీతికి ఎవరు పాల్పడిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ శంకర్ తెలిపారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రికేత్తినది డిసెంబర్ లో జరిగిన గద్వాలకు చెందిన సర్వేయర్ తెజేశ్వర్ హత్య కేసులో ఆంధ్రప్రదేశ్ కర్నూల్ జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడు బ్యాంకు మేనేజర్ తిరుమల రావుతో కూడా భారీగా వసూళ్లు చేసారని ఆరోపణలు వచ్చాయి. ఇదే విషయం పై అదనపు ఎస్పీ శంకర్ ను కొన్ని పత్రిక ప్రతినిధులు వివరణ కోరగా హత్య జరిగిన సమయంలో తాను భాధ్యతలో లేనని, ఈ మధ్యనే జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. అలాంటి ఆరోపణ పై ఎవరైనా స్పందించి వివరాలు అందజేస్తే వాటి పై కూడ విచారణ చేపడుతామని అదనపు ఎస్పీ శంకర్ తెలిపారు.

# పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి...

**– అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ...**



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): గత నాలుగు సంవత్సరాలుగా ప్రైవేటు కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు నడపడం ఆర్థికంగా ఎంతో ఇబ్బందిగా మారిందని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మనవి చేసిన స్పందన లేని కారణంగా కళాశాలలు బంద్ పాటిస్తున్నామని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో ఫీజు బకాయిలు విడుదల చేసేలా ఆలోచన చేయాలని కోరుతూ మంగళవారం కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపంలో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యం అధ్యాపక బృందం పాల్గొన్నారు

# మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): మాజీమంత్రి బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన నేపథ్యంలో మంగళవారం సుదర్శన్ రెడ్డి నివాసంలో సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్.

# హనుమాన్ దేవాలయంలో కార్తీకమాస దీపోత్సవ కార్యక్రమం...



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి కార్తీక మాసం సందర్భంగా వివిధ రంగుల ముగ్గులు వేసి దీపోత్సవ కార్యక్రమం ఆలయ అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ శ్రీధర్ ల నేతృత్వంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజన్న అన్నం హరీష్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ పెన్షన్‌పై ఉత్తర్వులు...



జగిత్యాల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): ఉద్యోగ విరమణ తర్వాత వివాహం చేసుకుంటే ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వబడదని రాష్ట్ర ప్రభుత్వం వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 335కు సవరణ చేస్తూ ఈ ఉత్తర్వులు మెమో నెంబర్ 149 ద్వారా ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పేట డివిజన్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క తో కలిసి ప్రచారంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్థానిక కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ...

**– జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్**



మెట్ పల్లి నవంబర్ 04 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం చోవల మధ్య ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని జిల్లా పశు వైద్య పాశుసంవర్ధన శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇట్టి తనిఖీలు భాగంగా గాలికుంట వ్యాధి నివారణ టీకాల వివరాలు అలాగే టీకాలకు సంబంధించిన ఆన్లైన్ అప్లోడింగ్ వివరాలు తెలుసుకున్నారు అనంతరం రికార్డులను పరిశీలించారు మెరుగైన పశు వైద్య సేవలు అందిస్తున్నారని పశు వైద్య కేంద్రం ఆవరణ పరిశుభ్రంగా ఉందని అభినందించారు అనంతరం చోలమద్ది పశు వైద్య ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిణి డాక్టర్ కొమ్మెర మనిషా పటేల్ పశు వైద్య సహాయక సిబ్బంది రమాదేవి ఖాజా ఆఫీస్ సబార్డినేటర్ చిరంజీవి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బహరేన్ లో మృతి చెందిన ఐదేళ్లకు గల్ఫ్ కార్మికుడి అంత్యక్రియలకు సన్నాహాలు...

**– బహరేన్ లో అంత్యక్రియలకు సమ్మతిస్తూ మృతిడి భార్య అఫిడవిట్ దాఖలు...**

**– సీఎం ప్రవాసీ ప్రజావాణి ని సందర్శన...**

**– కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి నవంబర్ 04 (వుదయం విలేఖరి) ఐదేళ్ల క్రితం బహరేన్ లో మృతి చెందిన జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణానికి చెందిన శ్రీపాద నరేష్ మృతదేహం అతిశీతల శవాగారంలో మగ్గుతోంది శవాన్ని భారత్ కు రవాణా చేయడం సాధ్యం కాదని ఇండియన్ ఎంబసీ స్పష్టం చేయడంతో బహరేన్ లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ మృతుని భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) నిరభ్యంతర పత్రంపై సంతకం చేశారు తదుపరి చర్యలకు కోసం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట సంజయ్ సీఎం ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించి మృతుడి సోదరుడు ఆనంద్ తో కలిసి నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) ను ప్రజావాణి ఇంచార్జి డాక్టర్ జి చిన్నారెడ్డి కి తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి కి అందజేశారు తెలంగాణ ప్రభుత్వం బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ తో సమన్వయం చేసి అక్కడే అంత్యక్రియలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్ వెళ్ళి అంత్యక్రియలకు హాజరుకానున్నారు బహరేన్ లోని సామాజిక కార్యకర్తలు డివి శివకుమార్ కోటగిరి నవీన్ కుమార్ నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్లు నంగి దేవేందర్ రెడ్డి సింగిరెడ్డి నరేష్ రెడ్డి సామాజిక సేవకులు మొరపు తేజ ఆకుల ప్రవీణ్ బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్ యజమానులతో అవగాహన సదస్సు...

**– మున్సిపల్ కమిషనర్ టి మోహన్**



మెట్ పల్లి నవంబర్ 04 (వుదయం విలేఖరి) మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పట్టణంలోని చికెన్ సెంటర్ల యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చికెన్ సెంటర్ యజమానులు చికెన్ వేస్ట్ ను మీ షాపు ముందుకు వచ్చే చికెన్ వేస్ట్ కనెక్షన్ బండికి అందజేయాలని సూచించారు చికెన్ వేస్ట్ బహిరంగ ప్రదేశాల్లో వేయడం వలన కుక్కలు ఎక్కువగా పెరగడం జరుగుతుంది. కావున పట్టణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా చికెన్ వేస్టులను బహిరంగ ప్రదేశాలు వేయకుండా చికెన్ వెస్ట్ కనెక్షన్ కోసం వచ్చే వాహానానికి అందించాలని సూచించారు .

బహిరంగ ప్రదేశాల్లో వేస్ట్ వేస్తే జరిమానా విధిస్తామన్నారు ప్రతి ఒక్కరు చికెన్ సెంటర్లలో తమ షాప్ కి సంబంధించిన లైసెన్సు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సందర్శన...



జగిత్యాల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలోని ఆయిల్ పామ్ తోటలను జగిత్యాల జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జి శ్యాంప్రసాద్ జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కె స్వాతి లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తోటల్లో వచ్చే చీడ పీడలు తెగుళ్ళు పోషక లోపాలను గుర్తించడం వాటి యాజమాన్య పద్ధతులు శ్యామ్ ప్రసాద్ వివరించారు ప్రస్తుతం తోటలలో బోరాన్ లోపం ఉందని ప్రతి చెట్టుకు 100 గ్రాములు బోరాన్ వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జి శ్యామ్ ప్రసాద్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కే స్వాతి ఉద్యాన విస్తరణ అధికార్లు అన్వేష్ అనిల్ లోహియా కంపెనీ మేనేజర్ విజయభరత్ క్షేత్ర సిబ్బంది రమణ అంబారి పేట అంతర్గం గ్రామ ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలు



బెల్లంపల్లి, నవంబర్4 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర వ్యాప్తంగా టి- సాట్, టి ఎస్ జి హెచ్ ఎంఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్వల్ స్టూడెంట్ కాంపిటీషన్ - 2025 లో బాగంగా మంగళవారం జెడ్పి హెచ్ ఎస్ తాండూరులో 6 వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉపన్యాస ,వ్యాసరచన ప్రతిభా పరీక్షా విభాగాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని తాండూరు,తంగళ్ళపల్లి,రేచిని, అచులాపూర్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని ఎంఈవో మల్లేశం తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా కెజిబివి, ఎంజెపిటి ఉపాధ్యాయులు వున్నారు. ఉపన్యాస పోటీలో మొదటి బహుమతి - ఈ తేజస్వి, 10 వ తరగతి జెడ్పి హెచ్ ఎస్ తాండూరు, వ్యాసరచన పోటీ లో - మొదటి బహుమతి జె . ప్రియమణి 10వ తరగతి జెడ్పి హెచ్ ఎస్ తాండూరు, ప్రతిభా పరీక్షా పోటీలో - ఎన్. సాయి కుమార్ 10వ తరగతి జెడ్పి హెచ్ ఎస్ రెచిని ప్రథమ బహుమతి పొందారు. వీరిని ఈ నెల 7న మంచిర్యాలలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్, రేచినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రదీప్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, మహాత్మ జ్యోతిబా ఫూలే పాఠశాల ఉపాధ్యాయులు, కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు న్యాయ నిర్నేతలుగా వ్యవహరించారు.

# మంత్రి వివేక్ తో కలిసి ఉప ఎన్నికల ప్రచారంలో జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మంగళవారం మంత్రి వివేక్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న అనంతరం షేక్ పేట్ డివిజన్ లో గడప గడపకు ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఇట్టి ప్రచారంలో మంత్రి వివేక్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దమ్మపేటలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన జిల్లా టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం



దమ్మపేట, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): దమ్మపేట మంగళవారం సాయంత్రం దమ్మపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఈరోజు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు కాపాకిష్టమోహన్, అశ్వరావుపేట టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ కట్రం స్వామి దొర, ముఖ్య అతిథులుగా పాల్గొని టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కట్నం ఎర్రప్ప సొసైటీ చైర్మన్ దమ్మపేట ములకలపల్లి మండల అధ్యక్షులు ఎండి వలీపాషా.తేల చెన్నయ్య, అంకుల్ వెంకటేశ్వరరావు, తెలుగు రైతు మండల అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ, నాయుడు వీరస్వామి, నాయుడు సుబ్బారావు, నాయుడు బాబురావు, భోగి సత్యం, చక్రపు ప్రసాదు, పారు పల్లి భద్రం, ఎస్ కే మౌలాలి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# బీసీల ఐక్యపోరాటాల తోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్

**-పార్టీలకు అతీతంగా బీసీలు కదలి రావాలి**

**-రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్**



మహబూబ్నగర్ బీసీ నాయకుల సమావేశం

మహబూబ్ నగర్ 4 నవంబర్ (వూదయం ప్రతినిధి):బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఐక్య పోరాటాల ద్వారా నే సాధ్య మవుతుందని బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్దన్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు పార్టీల వారీగా విడిపోకుండా వ్యక్తిగత స్వార్థాలు విడిచిపెట్టి బీసీల రాజ్యాధికారం ఏ విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని బీసీలు రాజకీయ చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు షెడ్యూల్ తొమ్మిది ద్వారా చట్టపరంగా బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. చట్టపరంగా బీసీలకు న్యాయం చేయాలని చిత్తశుద్ధి రాజకీయ పార్టీల లోపించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆచార్య జయశంకర్ వ్యవస్థాపద్యక్షులు తిమ్మసానిపల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్టీలుగా వర్గాలుగా విడిపోయి అనేక్యతకు లోన్ అవుతున్నారని గతంలో బీసీ నాయకులు ఎర్ర సత్యం పండుగ సాయన్న వర్గ శత్రువులు ఎవరో గుర్తించాలని స్వాభిమానంతో బీసీలు తిరగబడి రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు గతంలో ఉన్న బీసీ నాయకులు బీసీ ఎమ్మెల్యేలు బీసీల పట్ల అభిమానంతో మెలిగేవారని ఆయన గుర్తు చేశారు ఎమ్మార్పీఎస్ నాయకులు రాయకంటి రామదాసు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడే సాహు మహారాజ్ స్ఫూర్తితో బీసీ సంఘాలు 42 శాతం రిజర్వేషన్ సాధించుకోవాలని అందుకు ఎమ్మార్పీఎస్ మద్దతు ఉ ంటుందని వెల్లడించారు డిస్టిక్ క్లబ్ జనరల్ సెక్రెటరీ సంజీవ్ ముదిరాజ్ కు ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు సన్మానం చేశారు కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్ మైత్రి యాదయ్య ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘం అధ్యక్షులు మున్నూరు రాజు కోరమని వెంకటయ్య ఎస్ఎం ఖలీల్ సొరగొని రమేష్ గౌడ్ శ్రీనివాస్ సాగర్ మహేందర్ చందు యాదవ్ సాయిలు యాదవ్ మహేందర్ సారంగి లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ చిట్యాల సుధాకర్ ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఆలంపూర్ శాసనసభ్యులు



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి):జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ%శీ%లో అయిజ మాన పాడు ఇటిక్యాల వడ్డేపల్లి రాజోలి అలంపూర్ మొదలగు మండలాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు 16 లక్షల .25 వేల 500/- రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆఫీస్ కర్నూల్ లో చల్లా కాంపౌండ్ నందు మంగళవారం రోజు ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఆలంపూర్ శాసనసభ్యుడు విజయుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు ఆలంపూర్ శాసన సభ్యుడు విజయుడు ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలో ప్రతి బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పెదిరిపహాడ్ కు విశేష గౌరవం







నారాయణపేట నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం లో మల్టీ జోన్ 2లో జిల్లాల్లో పిఎంశ్రీ పాఠశాలల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన పీఎం శ్రీ జడ్. పి. హెచ్. ఎస్ పెదిరిపహాడ్ పాఠశాల, నారాయణపేట జిల్లా రాష్ట్రంలోని 10 ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలలలో ఒకటిగా ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకిష్టప్పని పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ ఐఏఎస్ ను శాలువా మేమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ రాజీవ్, ఏ ఎం ఓ విద్యాసాగర్ , సీఓ 1 నాగర్జునా రెడ్డి, ఎఫ్ ఏ ఓ యాదగిరి పాల్గొన్నారు. నారాయణపేట జిల్లాలోని మొత్తం 19 పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్లు హాజరయ్యారు. హైదరాబాద్లోని కొమురంభీం భవన్ లో పెద్దక్కడుమూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఒరియెంటేషన్ కార్యక్రమంలో పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్లకు మార్గదర్శక శిబిరం నిర్వహించారు .

# విద్యార్థులకు త్వరగా ఆపా ర్ ఐ డి పూర్తి చేయండి



మహబూబ్ నగర్ 4 నవంబర్ (వూదయం ప్రతినిధి):విద్యార్థులకుజి అపార్ ఐ డి.జనరేషన్ వంద శాతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,పోలీస్ లైన్స్ ను సందర్శించారు.పాఠశాలలో ఆపార్,ఐ.డి జనరేషన్ ను కలెక్టర్ పరిశీలించి సూచనలు చేశారు.కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,తదితరులు ఉన్నారు

# 100 పడకల ఆసుపత్రిలో మొదటి కాన్పు విజయవంతం



అలంపూర్ నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి మూడు నెలల క్రితం ప్రారంభమైన నిన్నటిదాకా ఒక కాన్పుకూడా జరగలేదు ఎట్టకేలకు మంగళవారం తెల్లవారుజామున ఆడబిడ్డకు పురుడోసుకుంది. ఉండవెల్లి మండల కేంద్రానికి చెందిన సంధ్య పండంటి పాపకు జన్మనిచ్చినట్లు స్టాఫ్ నర్స్ లతా తెలిపారు. ఆస్పత్రిలో అనుభవం గల డాక్టర్లు స్టాఫ్ నర్స్ లు ఉ న్నారని గర్భిణీలు నిశ్చింతంగా కాన్పులకు రావచ్చన్నారు.

# పర్దిపురంలో రోడ్డుపైన బైఠాయించిన విద్యార్థులు



గద్వాల నవంబర్ 04 ( వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా.అయిజ మున్సిపాలిటీ పరిధిలో పర్దిపురం స్టేజి దగ్గర బస్సులు ఆపడం లేదని పాఠశాల సమయంలో ప్రత్యేకమైన ఒక బస్సు నడపాలని డిమాండ్ చేస్తూ ఇప్పుడు వచ్చే బస్సులు నిండి రావడంతో ఆబస్సులో ఆపడం లేదు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆగ్రహించి రోడ్డుపై నిరసన తెలుపుతూ బేటాయించారు.

# ఉపాది హామి పనులు పరిశీలించిన

**ఏపీడీ శ్రీనివాసులు**



అలంపూర్ నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండల కేంద్రానికి చెందిన ఉపాదిహామి పనులు పక్కాగా జరగాలని ఏపీడీ శ్రీనివాసులు ఆదేశిం చారు మంగళవారం అయిజ మండల పరిధిలోని గ్రామాలలో ఉపాదిహామి పథకం కింద జరిగిన వ్యక్తిగత పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఏపీడీ శ్రీనివాసులు మాట్లాడారు. వలసల నివారణకు స్థానికంగా ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చేయాల్సిన పనులు పక్కాగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. చేయాల్సిన పనుల విషయంలో ఎక్కడ రాజీ పడమని అన్నారు. ఉపాధిహామి పథకం కింద నీటి కుంటలు ఏర్పాటు పొలం పొద్దును చేయటం తోటల పెంపకంతో సాగు భూమి అభివృద్ధి చెందటమే కాకుండా రైతులకు మేలు చేకూరుతుందని వివరించారు పైగా కూలీలలకు పని కల్పించటం జరుగుతుందని తెలిపారు. నీటి కుంటల ఏర్పాటుతో భూగర్భ జలం పెంపొందు తుందని తెలియచేశారు. అయిజ మండల పరిధిలోని సంకాపురం ఈడుగోనిపల్లి బింగిదొడ్డి, ఉత్తనూర్ గ్రామాలలో గతంలో జరిగిన వ్యక్తిగత పనులు భూమి చదును చేయటం, నీటి కుంటలు ఏర్పాటు, పండ్ల తోటల పెంపకం పనులు పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా టెక్నికల్ కో ఆర్డినేటర్ విద్యాధర్, ఏపీఓ లాలునాయక్, టెక్నికల్ అసిస్టెంట్ అశోక్ పాల్గొన్నారు

# రైతులు పత్తిని మంచిగా ఆరబెట్టుకుని మిల్లులకు తీసుకురావాలి

**-జిల్లా కలెక్టర్**



మహబూబ్ నగర్ 4నవంబర్ (వూదయం ప్రతి నిధి): రైతులు పత్తిని మంచిగా అరబెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 వుంటే మద్దతు ధర లభిస్తుందని, రైతులు ఇట్టి విషయాన్ని గమనించి మిల్లుకు మద్దతు ధర లభించే విధంగా పత్తి విక్రయానికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.పత్తి లూజ్ గా ఎక్కువ మొత్తం లో తీసుకు రాకూడదని సూచించారు..మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ.మందిరం లో కాటన్ మిల్లు యజమానులు,సి.సి. ఐ అధికారులు,మార్కెటింగ్,పోలీస్,రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26 కాటన్ సీజన్ సంబంధించి %ూ1 ,ూ2, ూ%3 కింద విభజించబడిన కాటన్ మిల్లులు రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మిల్లులు వెంటనే ప్రారంభించవలసినదిగా %జజ×% అధికారులకు సూచించారు. ఈ నెల 6న రాష్ట్ర జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ కొనుగోళ్ళు మూసివేయాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో మిల్లు యజమానులతో కలెక్టర్ ఈ సమావేశము ఏర్పాటు చేశారు. మిల్లులను మూయకూడదని, రైతులు తమ పత్తిని అమ్ముకొనులుకు ముందుగానే స్లాట్ బుక్ చేసుకున్నారని, వారికి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. జిల్లాలో (5) మిల్లులు ఉన్నాయని, వాటిలో నాలుగు ప్రారంభం అయినందున, మరి ఒక్క మిల్లు కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సి.సి. ఐ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం,ఆర్.డి.ఓ నవీన్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,మార్కెటింగ్ ఏ.డి.బాలమణి,సి.సి. ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, మార్కెట్ కమిటి కార్యదర్శులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి చేయుత నిచ్చిన పోలీస్

**-నిరుపేద కుటుంబానికి జగిత్యాల ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ ఆర్థిక చేయూత**



జగిత్యాల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) మార రమేష్ ధర్మపత్ని మార వసంతలు పురానిపేట జగిత్యాలలో చిన్న కిరాణం దుకాణం నడిపిస్తూ కిరాయికి ఉంటున్నారు వారి సంపాదన అంతంత మాత్రమే ఇల్లు జాగా చేతిలో చిల్లిగవ్వ లేదు రమేష్ గత ఆరు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిందని మందులు వాడిన తగ్గనందున హెర్నియా కూడా వచ్చిందని ఆపరేషన్ వెంటనే చేయాలని దానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పినారనీ చికిత్సకు చేయూత నివ్వమని ప్రార్థించగా రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్న వాసవి సేవాదళ్ జగిత్యాల మూడు వాట్సాప్ గ్రూపుల్లో షేక్ చేయగా ముందుకు వచ్చిన దాతల ద్వారా 47,969/- రూపాయల సహాయం సేకరించారు అట్టి డబ్బును జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఎండి ఆరిఫ్ అలీ ఖాన్ చేతుల మీదుగా అందజేశారు ఆఫీస్ లో పని చేస్తున్న ఏ ఎస్ ఐ శ్రీనివాస్ మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన సేవలను కొనియాడారు తాను భవిష్యత్తులో ఇంకా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ పని చేస్తున్న ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు

# త్రిశక్తి మాత ఆలయంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు

**-రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం**




కోరుట్ల, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఝాన్సీ రోడ్ లో గల త్రిశక్తి మాత ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అర్చనలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా విశక్తి మాత ఆలయ ఆవరణలో రోజుకు అవతారంలో అమ్మవారి చిత్రపటాన్ని వేసి చుట్టూ దీపాలను వెలిగించి భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు త్రిశక్తి మాత ఆలయంలో కార్తీకమాసం 15వ రోజు ఆంజనేయ స్వామి రూపంలో చిత్రపటాన్ని వేసి చుట్టూ దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు కార్తీక మాసం తెలుగు సంవత్సరంలో 8వ నెల పౌర్ణమి రోజున కృత్తికా నక్షత్రం కావున ఈనెల కార్తీకం హిందువులకు ఈనెల శివుడు విష్ణువులిద్దరూ పూజల కొరకు చాలా పవిత్రమైనది కార్తీక మాసం సందర్భంగా సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఇంటిలో తులసి ఉసిరి వంటి చెట్ల వద్ద దీపాలను వెలిగించి పూజలు నిర్వహిస్తారు అలాగే అర్చకులకు ఉసిరి జామ వంటి వాటితో దీపా దానం చేస్తారు ఈనెల శివుడు విష్ణువులిద్దరూ పూజ కొరకు చాలా పవిత్రమైనది కార్తీక మాసం గంగా స్నానాలకు వివిధ వ్రతములకు శుభప్రదమైనది స్కంద పురాణంలో ఈ విధంగా పేర్కొనబడిందని కార్తీకమాసం అంటే అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20 వరకు కార్తీకమాసం ఉంటుంది ఈ కార్తీకమాసం 2025 ఆధ్యాత్మిక సాధకులకు మోక్షమార్గం అని ఆధ్యాత్మికవేత్తలు చెబుతుంటారుశరదృతువులో వచ్చే కార్తీక మాసం పౌర్ణమి రోజు చంద్రుడు కృత్తికా నక్షత్రంలో సంచరిస్తాడు కాబట్టి ఈ మాసానికి కార్తీక మాసం అనే పేరు వచ్చింది కార్తీక మాసంలో చంద్రుడు పూర్ణుడై ఉంటాడు కాబట్టి కార్తీక సోమవారం రోజున తెల్లవారుజామున ప్రదోషకాలంలో శివుడికి అభిషేకం చేస్తే దీర్ఘకాలిక రోగాల్లో నుంచి ఉపశయనం కలుగుతుందని బిల్వార్చన చేయడం కూడా పవిత్రమైనదని ఈ మాసం శివారాధన తో పాటు శ్రీ విష్ణువును పూజించడం కూడా శుభప్రదం అని అన్నారు